క్లుప్తంగా

సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి

మిర్యాలగూడ : రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఎంపీ రఘువర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి ఆ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ముందుగా సంఘం ఆధ్వర్యంలో ఎంపీ, ఎమ్మెల్యేలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కంచర్ల అనంతరెడ్డి, అనుముల మధుసూదన్‌రెడ్డి, శాగా జలంధర్ రెడ్డి, వంగాల నిరంజన్‌రెడ్డి, గంటా సంతోష్‌రెడ్డి, పాపా చెన్నారెడ్డి, మన్నెం బుచ్చిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా శ్రీనివాస్



అడవిదేవులపల్లి : మండల నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్‌కు అడవిదేవులపల్లి ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పగిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో గురువారం ఇన్‌చార్జ్ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న తహసీల్దార్ సురేశ్‌కుమార్‌ను మాడుగులపల్లికి బదిలీ చేసి ఆ యన స్థానంలో నయాబ్ తహసీల్దార్ శ్రీనివాస్‌కు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు.

ప్రభుత్వ భూమిలో వరినాట్ల తొలగింపు

మిర్యాలగూడ : మిర్యాలగూడ పట్టణ శివారులోని సర్వే నంబర్ 626 ప్రభుత్వ భూమిలో కొందరు వేసిన వరినాట్లను తహసీల్దార్ హరిబాబు ఆధ్వర్యంలో గురువారం తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఆర్‌ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు తప్పవు

మిర్యాలగూడ : ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే వారిపై చర్యలు తప్పవని తహసీల్దార్ హరిబాబు అన్నారు. గురువారం మండలంలోని ఆలగడప గ్రామంలో సర్వే నంబర్ 833లో గల 1.30 ఎకరం ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ భూమిగా బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమించినా, నిర్మాణాలు చేపట్టినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ సత్యనారాయణ తదితరులున్నారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

మిర్యాలగూడ : ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ వీరస్వామి అన్నారు. గురువారం స్థానిక ఆర్‌టీఏ కార్యాలయం వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. నిబంధనల ప్రకారం వాహనాలను నడపాలని, నిబంధనలను అతిక్రమించినట్లయితే లైసెన్స్ రద్దు చేసి కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీఏ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం

- నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



డిండి : రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్

డిండి : గ్రామీణ ప్రాంతాలాభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీ రఘువీర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఐబీ క్వాటర్స్ నుంచి అంగడి బజార్ వరకు సెంట్రల్ లైటింగ్‌తో కూడిన సీసీ రోడ్డు, అక్కడి నుంచి ప్రభుత్వ విత్తనోత్పత్తి కేంద్రం వరకు రూ. 3.5 కోట్లు ఖర్చు చేసి నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీ, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లోనున్న ప్రాజెక్టులన్నింటికీ సరిపడా నిధులు మంజూరు చేసి వచ్చే నాలుగేళ్లలో పనులు పూర్తి చేసి జిల్లాలోని ప్రజలకు సాగు, తాగు నీటి సమస్య శాశ్వతంగా దూరం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వదిలేసిన డిండి ఎత్తిపోతల పథకానికి రూ.1800 కోట్లు కేటాయిస్తూ ఏదుల రిజర్వాయర్ నుంచి నీటిని తరలించేందుకు ఇంటీవల మంత్రవర్గం ఆమోదం తెలిపిందని, సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్పించి ఇస్తామని, ఈనెల 26న రైతులందరికీ రైతు భరోసా, భూమి లేని రైతు కూలీలకు ఏటా రూ. 12వేలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయలో లబ్దిదారులకు వారు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. అనంతరం స్త్రీ నిధి, మత్స్యశాఖా ద్వారా మంజూరైన సంచార చేపల విక్రయ వాహనాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌ఓ చరిత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జమున మాధవరెడ్డి, తహసీల్దార్ ఆంజనేయులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, మండలాధ్యక్షుడు రాజేష్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, యువజన మండలాధ్యక్షుడు గడ్డమీది సాయి, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్, లక్ష్మణ్, దామదర్ రెడ్డి, రాములు, సలయ్యరేక్యానాయక్, భీముడు, బాలయ్య, బుచ్చిరెడ్డి, శైలేష్ పాల్గొన్నారు.

నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి



చందంపేట : అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

చందంపేట : దేవరకొండ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్‌లు అన్నారు. గురువారం చందంపేట మండలంలోని డిండి పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి వీరన్నగూడెం వరకు రూ.1.35 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, నేరెడుగొమ్ము మండలంలోని తిమ్మాపురం నుంచి శాఖవెల్లి వరకు రూ.3.15కోట్లతో బీటీ రోడ్డు, రూ.3.10కోట్ల వ్యయంతో నేరెడుగొమ్ము నుంచి కాచరాజుపల్లి వరకు రహదారి లైటింగ్ పనులకు, పెద్దమునిగల్ గ్రామంలో రూ.1.20కోట్లతో రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీ, ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాదవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య, జర్పుల బద్యానాయక్, పీఏసీఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలంయాదవ్, సిరాజ్ ఖాన్, గోవిందుయాదవ్, కోతి యుగేందర్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, సర్వయ్య, బసవారెడ్డి, మల్లారెడ్డి, శంకర్‌రావు, వెంకటయ్య, సురేందర్‌రెడ్డి, వేణుధర్‌రెడ్డి, మున్నయ్యయాదవ్, రాంసింగ్, పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి ఆలయాలు ముస్తాబు



దేవరకొండ : రామాలయంలో ఏర్పాట్లు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

దేవరకొండ : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని ఆయా దేవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాటు పూర్తి చేశారు. పట్టణంలోని శ్రీ గరుడాద్రి వెంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు కోదండ రామాలయంలో ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా ఆలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం సాయంత్రం వరకు దేవాలయా ల్లో మండపాల నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు,ఆలంపల్లి నర్సింహా, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులున్నారు.

కొండమల్లేపల్లి : వైకుంఠ ఏకాదశి పర్వదినానికి కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఆలయాలు ముస్తాబయ్యాయి. పెండ్లిపాకల గ్రామపంచాయతీలోని పీల్యతండా కొండపై శ్రీ లక్ష్మి అలివేలు మంగ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్స కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ వేంకటేశ్వరస్వామికి పంచామృతాభిషేకం, కల్యాణోత్సవం, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



విద్యార్థులకు టై, బెల్టులు, ఐడీ కార్డులను అందిస్తున్న ఎంఈఓ రాములు

పెద్దవూర : ప్రభుత్వ పాఠశాలల్లోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి తరి రాములు అన్నారు. గురువారం మండలంలోని వెల్మగూడెం గ్రామానికి చెందిన కొమ్మగోని నాగరాజు తన సొంత ఖర్చులతో జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు ఉచితంగా అందించిన టై, బెల్టులు, ఐడీకార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. నూరు శాతం ఉత్తీర్ణతకు ఉదయం, సాయంత్రం సమయాల్లో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం దాత కొమ్మగోని నాగరాజును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు కె.వసంతకుమార్, జి.హిమవంత రెడ్డి, జి.రామకృష్ణారెడ్డి, గుంటుక రామాంజిరెడ్డి, వెంకటయ్య, సమత, శకుంతల, లెనిన్‌బాబు, అమ్మ ఆదర్శకమిటీ చైర్మన్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను మరవద్దు

- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేస్తున్న సబ్ కలెక్టర్

మిర్యాలగూడ టౌన్ : సంస్కృతి, సంప్రదాయాలకు మరవద్దని సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. గురువారం పట్టణంలోని మినీ రవీంద్ర భారతీ వద్ద వి. సత్యనారాయణ అండ్ కంపెనీ, చార్టెడ్ అకౌంటెట్స్ ఆధ్వర్యంలో మున్సిపల్ మెప్మా మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలను ఆయన పరిశీలించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో పోటీతత్వం అనేది ఉండాలన్నారు. పోటీతత్వం ఉంటేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతారన్నారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మహిళలకు సంక్రాంతి పడుండగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ ఎకౌంటెంట్ వజ్రపు సత్యనారాయణ, మహిళలు మెప్మా మహిళలు జాజుల చంద్రకళ, సరిత, వినోద, పద్మ, ఝాన్సీ, షాజా, మైత్రి, లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి శిశుమందిర్‌లో..

మిర్యాలగూడ : పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో గురువారం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం చెన్నూరు రవికుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను తెలియచేసే గొప్ప పండుగ సంక్రాంతి అని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పిట్టల రాములు, నాగమణి, స్వాతి, మానస, రేణుక, జయశ్రీ, భవాని పాల్గొన్నారు.



మిర్యాలగూడ : సరస్వతి శిశుమందిర్‌లో ముగ్గులు వేస్తున్న చిన్నారులు

కష్టపడితేనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలం

హాలియా : విద్యార్థులు కష్టపడితే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని హైదరాబాద్ అదనపు కలెక్టర్ వి రాములు అన్నారు. తను చదువుకున్న హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించి మాట్లాడారు. ఈ పాఠశాలల్లో పూర్వ ప్రధానోపాధ్యాయులు రామాంజాచార్యులు ఆశీస్సులతో తాను ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నతస్థితికి చేరుకోగలిగానన్నారు. విద్యార్థులు కూడా కష్టపడి చదివి గొప్ప స్థానాలకు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త యాదగిరి, హెచ్‌ఎం కృష్ణమూర్తి, పూర్వవిద్యార్థులు నాగిరెడ్డి, జలీల్, షర్ఫోద్దీన్, ఝాన్సీ, మహమ్మద్, వెంటకయ్య, ఆదిరెడ్డి, ప్రసాద్, అక్కయ్య బాబు, కృష్ణంరాజు



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వి రాములు

ఫాతిమా షేక్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



మిర్యాలగూడ టౌన్ : ఫాతిమా షేక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, నాయకులు



దేవరకొండ : ఫాతిమా షేక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : ముస్లిం బాలికల విద్య కోసం పాటుపడిన మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్‌ను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫాతిమా షేక్ 194 జయంతిని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, శేఖర్, అరుణ, సత్యనారాయణరెడ్డి, మాధవి, సంధ్యారాణి, జ్యోత్స్న, శ్రీనివాస్, శ్రీదేవి, ప్రవంతి, కీర్తి, సంజన, అనిత, గాయత్రి, విజ్ఞత, రేణుక, వెన్నెల, అఖిల, నరేష్, ఉన్నారు.

దేవరకొండ : మొట్టమొదటి మైనార్టీ మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్194వ జయంతిని గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు వెంకటయ్య ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల్లో విద్యావ్యాప్తికి ఆమె చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎర్ర ఆంజనేయులు, ఆరెకంటి ఏసు, పోతెం సహదేవుడు, ఎర్ర యాదగిరి, మాతంగి శ్రీను, సైదులు, వెంకటాచారి, సంజీవ, ప్రభు, లక్ష్మయ్య, చిన్నలింగం తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి



మండల వైద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

మిర్యాలగూడ : ఆశా వర్కర్లకు సర్వే పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బైరం దయానంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశలు దామరచర్ల మండల వైద్యాధికారి డాక్టర్ నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం లెప్రసీ, పల్స్ పోలియో సర్వేలతోపాటు ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ పరీక్ష కేంద్రాల వద్ద డ్యూటీకి డబ్బులు ఇస్తామని ఆశాలతో పనిచేయించుకోని ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. అన్నిరకాల సర్వే పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించేంతవరకు కొత్తగా సర్వేలు చేయొద్దని యూనియన్ నిర్ణయించిందన్నారు. అధికారులు ఒత్తిడి చేసి ఆశలను భయభ్రాంతులకు గురిచేసి సర్వేలు చేయాలని చెప్పడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి, జయమ్మ, పద్మ, అచ్చాలి, సుజాత, ఉమా, ఇందిరా, సైదమ్మ పాల్గొన్నారు.

బీజేపీ మండల, పట్టణ అధ్యక్షుల నియామకం



రవికుమార్ యాదవ్ మిర్యాలగూడ



పెదమాం భరత్, వేములపల్లి



వస్కుల సుధాకర్, దేవరకొండ



రెమడాల రమేష్, త్రిపురారం



సముద్రాల నగేష్, చింతపల్లి

మిర్యాలగూడ టౌన్ : భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ పట్టణ వన్ టౌన్ అధ్యక్షుడిగా బంటు యాదగిరి, టూ టౌన్ అధ్యక్షుడిగా పెద్దబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, మిర్యాలగూడ మండల అధ్యక్షులుగా జంగిలి రవికుమార్ యాదవ్‌లను జిల్లా స్థానిక సంస్థాగత ఎన్నికల అధికారి కట్టా సుధాకర్ రెడ్డి గురువారం నియమించారు. వారితో పాటు జిల్లా పార్టీ కౌన్సిల్ సభ్యులుగా విశ్వనాథం, లక్ష్మారెడ్డి, విద్యాసాగర్‌లను నియమించారు.

వేములపల్లి అధ్యక్షుడిగా భరత్

వేములపల్లి : బీజేపీ వేముపల్లి మండల అధ్యక్షుడిగా పెదమాం భరత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు బీజేపీ జిల్లా సంస్థాగల ఎన్నికల అధికారి కట్టా సుధాకర్‌రెడ్డి నియామకపత్రం అందజేశారు. తన నియామకానికి కృషి చేసిన పార్టీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, నాయకులు సజ్జల నాగిరెడ్డి, చిల్లంచర్ల అభి, హనుమంత్‌రెడ్డి, సాంబమూర్తిలకు కృత/ తలు తెలిపారు.

దేవరకొండ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా సుధాకర్

దేవరకొండ : భారతీయ జనతా పార్టీ దేవరకొండ మున్సిపాల్టీ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన వస్కుల సుధాకర్ ఎన్నికయ్యారు. గురువారం ఈ మేరకు ఆయన ఎన్నికను ధృవీకరిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వస్కుల సుధాకర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. దేవరకొండ పట్టణంలో పార్టీ బలోపేతాని కి తనవంతు కృషి చేస్తానన్నారు.





మిర్యాలగూడ వన్ టౌన్, టూ టౌన్ అధ్యక్షులుగా యాదగిరి, వెంకటేశ్వర్లు

త్రిపురారం అధ్యక్షుడిగా రమేష్

త్రిపురారం : బీజేపీ త్రిపురారం మండల అధ్యక్షుడిగా రెమడాల రమేష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన సాగర్ నియోజక వర్గ ఇన్‌చార్జీ కంకణాల నివేదిత ధర్ రెడ్డి, త్రిపురారం మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

చింతపల్లి మండల అధ్యక్షుడిగా నగేష్

చింతపల్లి : బీజేపీ చింతపల్లి మండల అధ్యక్షుడిగా సముద్రాల నగేష్‌ను నియమించినట్లు రాష్ట్ర అధికార ప్రతినిధి జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ కట్టా సుధాకర్ రెడ్డి గురువారం ప్రకటించారు. తన ఎన్నికకు సహకరించిన బూత్ అధ్యక్షుడు, బీజేపీ క్రియాశీలా సభ్యులకు జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ కట్టా సుధాకర్ రెడ్డి, జిల్లా స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

అడవిదేవులపల్లి : గుర్తు తెలియని వ్యక్తులు వ్యవసాయ పొలాల వద్ద మోటార్లు, వైర్లు దొంగలిస్తున్నందునా రైతులు అప్రమత్తంగా ఉండాలని అడవిదేవులపల్లి ఎస్‌ఐ శేఖర్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. పోలీస్ సిబ్బంది రాత్రి వేళల్లో గస్తీ తిరుగుతున్నారని, మీరు కూడా రాత్రి సమయంలో ఒక్కసారి మీ వ్యవసాయ మోటార్ల వద్దకు వెళ్లి చూసుకోవాలని సూచించారు. ఏమైనా అనుమానంగా ఉంటే వెంటనే సమాచారం అందించాలని తెలిపారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

కొండమల్లేపల్లి : సావిత్రీబాయి పూలే జయంతి వారోత్సవాల్లో భాగంగా కొండమల్లేపల్లి టీఎస్ యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మహిళా ఉపాధ్యాయులను గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగేశ్వర్‌రావు, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌చారి, చేపూరి సంజీవకుమార్, చిన్నముత్యాలు, భాను ప్రకాష్, జనార్దన్‌రెడ్డి, గోవర్ధన్‌రావు, శ్రీదేవి, శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులదే బాధ్యత

మిర్యాలగూడ : పిల్లల పెంపకంలో తల్లిదండ్రులదే గురుతర బాధ్యత అని ప్రముఖ చిన్న పిల్లల సైకాలజిస్ట్ వర్ధని కొణిదెన అన్నారు. గురువారం పట్టణంలోని కృష్ణకాలనీలోని సేజ్ గీతాంజలి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఆమె అవగాహన కల్పించి మాట్లాడారు. పిల్లలు అన్ని రంగాల్లో రాణించడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాధారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

డీఎంకు వినతి

మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీలోని అద్దె బస్సులను యాజమానుల ఇంటి వద్దనే నిలుపుకోవాలని, రోడ్లపై నిలపొద్దని కోరుతూ గురువారం మిర్యాలగూడ డిపో మేనేజర్ రాంమోహన్‌రెడ్డికి బీసీ సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంఘాల నాయకులు మురళి యాదవ్, దాసరాజు జయరాజు, సత్య ప్రకాశ్‌నాయుడు, సురేష్ యాదవ్ , సత్యనారాయణ, అశీష్, కిరణ్, సంతోష్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

హాలియా : పట్టణంలోని పేరూర్ రోడ్డులో గురువారం వివిధ సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. బహుమతుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా ఎస్‌ఐ సతీశ్‌రెడ్డి హాజరయ్యారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన మహిళ గాయత్రికి ఎస్‌ఐ సతీష్‌రెడ్డి రూ. 5016 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సైదులు, బచ్చు సతీష్, మహేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

త్రిపురారం : మండలంలోని మట్రిగూడెం గ్రామానికి చెందిన బిట్టు అంజి నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డికి వ్యక్తిగత సహాయకుడిగా పని చేస్తున్నారు. ఇటీవల బిట్టు అంజి కుటుంబ సభ్యులు ఒకరూ అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో గురువారం నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అంజి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులతో కలసి బిట్టు కళావతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజా సంఘాల నిరసన

మిర్యాలగూడ టౌన్ : భావ ప్రకటన స్వేచ్ఛపై, విద్వేశపు దాడులను ఖండిస్తూ, పౌర, ప్రజా సంఘాల ఐక్య వేదిక, లౌకిక ప్రజాస్వామ్యవాదుల ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్య వేదిక నేతలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామారావు, జాడీరాజు, రామయ్య, హుస్సెన్, ప్రభాకర్, ఉదయకుమారీ, గణేష్, శ్రీనివాసాచారి, రమణారెడ్డి, శ్రీనివాస్, అంబటి నాగయ్య ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

కొండమల్లేపల్లి : ఎమ్మార్పీస్ పెండ్లిపాకల గ్రామ కమిటీని గురువారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్యమాదిగ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మహేస్‌మాదిగ, గ్రామ శాఖ అధ్యక్షుడిగా వస్కుల కృష్ణయ్య, ఉపాధ్యక్షుడిగా వస్కుల చింటు మాదిగ, కార్యదర్శిగా కూర అనిల్ మాదిగ, సహాయ కార్యదర్శిగా ఉపేందర్, కోశాధికారిగా అనిల్‌లను ఎన్నుకున్నారు.

బడుల బలోపేతానికి కృషి

చింతపల్లి : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కృషి చేస్తుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు సోనగంటి వేణుగోపాల్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ సఘం 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ,ప్రధాన కార్యదర్శి శివకోటి కిరణ్ కుమార్ టీపీయూఎస్ వెంకటేశ్వర్లు, డివిజన్ నాయకులు వినోద్, పాల్గొన్నారు.

పన్ను వసూళ్లు వందశాతం పూర్తి చేయాలి

మిర్యాలగూడ: పన్ను వసూళ్లను వచ్చే నెల నాటికి వందశాతం పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటయ్య అన్నారు. గురువారం మిర్యాలగూడలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆయా మండలాల పంచాయతీ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలన్నారు. కొత్తగా నిర్మించే ఇళ్లకు అనుమతి ఫీజు వసూలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, ఎంపీడీఓ శేషగిరి శర్మ, మాతంగి రమేష్, మోహిని, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

యువత క్రీడల వైపు దృష్టి సారించాలి

చింతపల్లి : యువకులు చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా క్రీడలపైపు దృష్టి సారించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ధనరాజ్ అన్నారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం వారి సౌజన్యంతో చైతన్య మహిళా మండలి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ ధనరాజ్ హాజరై విజేతలకు బహుమతులు, క్రీడ సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో కొండానాయక్, కిరణ్ కుమార్, యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌ల నిర్వహణ అభినందనీయం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓలు

మిర్యాలగూడ : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు లక్పతినాయక్ మెమోరియల్, సమగ్ర భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టుల నిర్వహించడం అభినందనీయమని ఎంఈఓలు బాలు, బాలాజీ నాయక్, లక్ష్మణ్‌నాయక్, రవిలు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లక్పతినాయక్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించే టాలెంట్ టెస్ట్ పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, టీజీయూఎస్ జిల్లా అధ్యక్షుడు కొర్ర కృష్ణకాంత్‌నాయక్, ఫౌండేషన్ కన్వీనర్ పానుగోతు గోపినాథ్, సమగ్ర భారత్ ట్రస్ట్ కన్వీనర్ అజయ్, విజయ్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్యకు నివాళి



నాగార్జున సాగర్ : నర్సింహయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న భగత్, బీఆర్‌ఎస్ నాయకులు

నాగార్జునసాగర్ : మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య 69వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. హిల్‌కాలనీలోని నెహ్రూపార్కులో ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే భగత్, బీఆర్‌ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయన ఆశయాలను కొనసాగిస్తామంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు వివిధ మండలాలలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

త్రిపురారం : సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య 69వ జయంతి వేడుకను నిడమనూరు మండలంలోని వేంపాడు గ్రామ పరిధిలో కుటుంబ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర్ మాజీ ఎమ్మెల్యే భగత్ యాదవ్, నర్సింహయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాదం సంపత్ కుమార్, బాబురావు నాయక్, వెంకటేశ్వర్లు, రవి నాయక్, శ్రీకర్ నాయక్, నిమ్మ నాయక్, శంకర్, గోపి నాయక్, పాల్తి శంకర్, రమేష్ నాయకులు, పాల్గొన్నారు.